
# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 2 | పేజీలు: 5 | వెల: రూ.4/- | గురువారం 21 ఆగస్టు 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

## అగ్ని-5 క్షిపణి పరీక్ష విజయవంతం

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (నమస్తే ఉదయం) అగ్ని-5 మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపణిని డీఆర్‌డీవో బుధవారం విజయవంతంగా పరీక్షించింది. ఒడిశా తీరం చాందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి దీనిని పరీక్షించారు. ఈ ప్రయోగ పరీక్ష ద్వారా అన్ని రకాల సాంకేతిక, నిర్వాహక పారామితులను ధ్రువీకరించినట్టు రక్షణ శాఖ తెలిపింది. ఈ క్షిపణి 5 వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు.

# హైదరాబాద్‌ను మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం




### హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి
### హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు
### అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల
### గచ్చిబౌలిలో రిజిస్ట్రార్ ఆఫీసులకు సీఎం రేవంత్ శంకుస్థాపన
### ఇంటిగ్రేటెడ్ రిజస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్

**హైదరాబాద్, ఆగస్టు 20 (నమస్తే ఉదయం)**

రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడిరచారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు- పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువు కోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ- నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ ..మిగతా 2లో



## లోక్‌సభలో మూడు కీలక బిల్లులు

### ప్రవేశపెట్టిన అమిత్ షా.. జేపీసీకి సిఫార్సు
### కాపీలను చింపి అమిత్ షా పైకి విసిరిన విపక్షాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 20 (నమస్తే ఉదయం)**

తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజుల పాటు నిర్బంధంలో ఉంటే ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులను పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లుతో సహా మూడు బిల్లులను కేంద్రం లోక్‌సభలో ప్రవేశ పెట్టింది. ఈ సందర్భంగా ప్రతిపక్షాల నుంచి పెద్దఎత్తున నిరసన వ్యక్తమైంది. బిల్లుల కాపీలను చింపి అమిత్ షాపైకి విసిరారు. ప్రతిపాదిత బిల్లులు రాజ్యాంగం, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నట్లు విపక్షాలు ఆరోపించాయి. అయితే ఈ బిల్లులను హడావుడిగా తీసుకొచ్చారనే విమర్శలను కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపనున్నట్లు ప్రకటించారు. నేరం చేస్తే ప్రధాని, సీఎంలు, మంత్రులకు సైతం ఉద్వాసన పలికేలా కేంద్రం ఈ మూడు కీలక బిల్లులను తీసుకువచ్చింది. ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే బిల్లులను కేంద్ర హెూం మంత్రి అమిత్ షా లోక్ సభలో ప్రవేశపెట్టారు. గవర్నమెంట్ ఆఫ్ యూనియన్ టెరిటరీస్ సవరణ బిల్లు, 130వ రాజ్యాంగ సవరణ బిల్లు, జమ్ముకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ ..మిగతా 2లో

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ నామినేషన్



### ప్రధాని మోదీ హాజరు

ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలు చేశారు. రాజ్యసభ సెక్రటరీ జనరల్‌కు ఆయన బుధవారం మధ్యాహ్నం నామినేషన్ పత్రాలు అందించారు. నామినేషన్ ..మిగతా 2లో

## కాంగ్రెస్ పాలనలో రోడ్డెక్కిన రైతన్నలు

### కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు
### ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి
### కేసీఆర్ పాలనలో ఇంతటి దుస్థితి ఏనాడూ రాలే
### మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, ఆగస్టు 20 (నమస్తే ఉదయం)**

పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం ..మిగతా 2లో

## ఆన్‌లైన్ బెట్టింగ్ చేస్తే రూ.కోటి జరిమానా



### గేమింగ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం
### మూజువాణి ఓటుతో బిల్లుకు లోక్‌సభ ఆమోదం
### విపక్ష సభ్యుల నిరసనల మధ్య బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి

**న్యూఢిల్లీ, ఆగస్టు 20 (నమస్తే ఉదయం)**

ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్స్‌పై నిషేధం విధించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.ది ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు-2025కు మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించింది. ఈ గేమ్స్ ద్వారా మనీ లాండరింగ్, ఆర్థిక మోసాలు, వ్యసనపరులు గా మారుతున్న వారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో వాటికి చెక్ పెట్టేందుకు ఈ బిల్లు తెచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ బిల్లులో ఆన్‌లైన్ గేమ్స్‌కు సంబంధించిన అడ్వర్టైజ్‌మెంట్లపైనా నిషేధం విధించారు. అలాంటి గేమ్స్‌కు బ్యాంక్‌లు, ఇతర ఆర్థిక సంస్థలు నిధులు సమకూర్చకుండా, నిధులు బదిలీ చేయకుండా ఆంక్షలు విధించారు. విపక్షాల ఆందోళనల మధ్య కేంద్ర మంత్రి అశ్వినీవైష్ణవ్ ఈ బిల్లుపై సంక్షిప్త ..మిగతా 2లో

## రాష్ట్రానికి అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా

### యూరియా సరఫరాకు కేంద్రం ఆదేశం
### స్పందించిన మంత్రి తుమ్మల
### కేటీఆర్ విమర్శల్లో అర్థం లేదని వ్యాఖ్య



**హైదరాబాద్, ఆగస్టు 20 (నమస్తే ఉదయం)**

తెలంగాణలో యూరియా కొరతపై కేటీఆర్ విమర్శలకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కౌంటర్ ఇచ్చారు. ఈ వారంలోనే రాష్ట్రానికి అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా ..మిగతా 2లో

## గచ్చిబౌలిలో రిజిస్ట్రార్ ఆఫీసులకు

# సీఎం రేవంత్ శంకుస్థాపన

మొదటి పేజీ తరువాయి...

భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానవిరీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడిరచారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లు- ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్స్ట్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు- పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు.. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్ ను నిలుపుకుందామా? అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్ కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి



ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ- పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కాబట్టి, వరిజిబాల్ సిటీ-ని గోల్డెన్ సిటీ- చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్ట్రాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాలన్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కళ నెరవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి.. రాత్రుళ్ళు అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు. అయితే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరాబాద్ కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఇప్పుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీని శాసిస్తున్నాం.. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్పకూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటు-న్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానవిరీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె- బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు.. నేరం చేసే వాళ్ళ మాదిరిగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వాళ్ళను చూసే పరిస్థితి మారాలని సీఎం సూచించారు. అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రభుత్వం విరీది.. విరీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు- చేస్తున్నాం.. విదేశాల్లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు మంచి పేరు ఉంది.. అన్ని ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేయాలి.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడిరచారు. ఇక, జూన్ 2వ తేదీ లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్స్ట్రక్షన్ వారు ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

## రాష్ట్రానికి అదనంగా 50 వేల

# మెట్రిక్ టన్నుల యూరియా

మొదటి పేజీ తరువాయి...


చేయాలని కేంద్ర ఎరువుల మంత్రిత్వ శాఖను కోరినట్లు- మంత్రి తెలిపారు. తెలంగాణ రైతాంగ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే సరఫరా చేయాలని విజ్ఞప్తి చేసినట్టు- చెప్పారు. పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ ఎంపీలు చేపట్టిన ఆందోళన ఫలితంగా ఈ చర్యలు ప్రారంభమయ్యాయని తుమ్మల వ్యాఖ్యానించారు. కోరమాండల్ ఇంటర్నేషనల్‌కు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసి, మూడు షిప్‌మెంట్లలో యూరియా సరఫరా చేయనున్నట్టు- వెల్లడించారు.యూరియా కొరతపై బీఆర్‌ఎస్ నేత కేటీ-ఆర్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అర్థరహితమైనవి అని తుమ్మల తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో బఫర్ స్టాక్స్ లేకపోవడం వాస్తవం కాదని, యూరియా సరఫరాలో జరిగిన ఆలస్యానికి కేంద్ర ప్రభుత్వ జాప్యం కారణమని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీలు రైతాంగాన్ని తప్పుదోవ పట్టిస్తూ, చెప్పుల క్యూ లైన్ డ్రామా లాంటి కార్యక్రమాలతో మభ్యపెడుతున్నాయని విమర్శించారు. తుమ్మల వివరాల ప్రకారం, తెలంగాణ రైతాంగానికి మొత్తం 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపు జరిగింది.అందులో 2.10 లక్షల టన్నుల కొరత ఇంకా కొనసాగుతుందని, ముఖ్యంగా ఈ నెలలో వినియోగం ఎక్కువగా ఉండటం వల్ల అదనంగా 80 వేల టన్నులు అవసరమవుతున్నాయని వెల్లడించారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు వ్యాఖ్యలను కూడా తుమ్మల తప్పుబట్టారు. అవి రైతాంగ సమస్యలపై అవగాహన రాహిత్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. ‘సవాళ్లు విసరడం కాదు, సమస్యకు పరిష్కారం కనుక్కోవడమే ముఖ్యమని‘ తుమ్మల స్పష్టం చేశారు. రైతాంగ శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటు-ందని మంత్రి హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ పాలనలో

# రోడ్డెక్కిన రైతన్నలు

మొదటి పేజీ తరువాయి...

తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కెటిఆర్ గుర్తు చేశారు. గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు.



## ఆన్‌లైన్ బెట్టింగ్ చేస్తే

# రూ.కోటి జరిమానా

మొదటి పేజీ తరువాయి...

ప్రకటన చేసిన తర్వాత లోక్‌సభ మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది. రాజ్యాసభ ఆమోదం కూడా పొందితే ఆన్‌లైన్ బెట్టింగ్ గేములను నేరంగా పరిగణిస్తారు.

“ప్రస్తుత డిజిటల్ టెక్నాలజీలో ఆన్‌లైన్ గేమింగ్ చాలా కీలకంగా మారింది. ఇందులో మొత్తంగా మూడు సెగ్మెంట్లు ఉండగా, అందులో రెండింటి వల్ల ఎలాంటి నష్టంలేదు. వీటి వల్ల సమాజానికి కూడా ఎంతో లాభం కలుగుతుంది. మూడోదైన ఆన్‌లైన్ గేమింగ్ సెగ్మెంట్ వల్ల సమాజానికి హానీ కలుగుతుంది. చాలా మంది పిల్లలు, మధ్యతరగతి కుటుంబాలు డబ్బులు పెట్టి మోసపోతున్నాయి. ఫలితంగా ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు చూస్తున్నాం. అందుకే వీటి పరిష్కారంగా మూడేళ్ల పాటు శ్రమించి ఈ బిల్లును తీసుకువచ్చాం. గేమింగ్ ఇండస్ట్రీతో సైతం తీవ్రంగా చర్చించి బిల్లును తెచ్చాం. గేమింగ్ వ్యవస్థలోని మంచిని ప్రోత్సహించి, మోసాలను, వ్యసానాలను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ బిల్లు ద్వారా భారత్ గేమింగ్ హబ్‌గా మారుతుంది.”

### అశ్వీణి వైష్ణవ్, కేంద్రమంత్రి

ఆన్‌లైన్ బెట్టింగ్ చేసేవారికి మూడేళ్ల వరకు జైలుశిక్ష లేదా కోటి రూపాయల వరకు జరిమానా లేదా ఆ రెండూ విధించేలా బిల్లులో నిబంధనలు ప్రతిపాదించారు. ఆన్‌లైన్ గేమ్స్ అడ్వర్టయిజ్ మెంట్లలో భాగం పంచుకున్న వారికి గరిష్ఠంగా రెండేళ్ల జైలు, 50లక్షల వరకు జరిమానా విధిస్తారు. గేమింగ్ ఆర్థిక లావాదేవీల్లో ప్రమేయమున్నవారికీ గరిష్ఠంగా మూడేళ్లు జైలుశిక్ష, కోటి రూపాయల వరకు జరిమానా విధించేలా నిబంధనలు రూపొందించారు. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడేవారిని నేరస్థులుగా కాకుండా బాధితులుగా చూడాలని ఈ బిల్లులో తెలిపారు.

## లోక్‌సభలో

# మూడు కీలక బిల్లులు

మొదటి పేజీ తరువాయి...

సవరణ బిల్లులుగా వాటిని పేర్కొన్నారు. ఈ సమయంలో అధికార విపక్షాల మధ్య వాగ్వాదం జరిగింది. కాంగ్రెస్ సహా విపక్ష పార్టీల ఎంపీలు బిల్లు కాపీలు చింపి సభలో విసిరారు. వెల్ దగ్గరికి వెళ్లి చింపిన బిల్లు ప్రతులను టీఎంసీ ఎంపీలు విసిరారు. హోం మంత్రి అమిత్‌షా స్థానం వైపు కూడా విసిరారు. గుజరాత్ హోంమంత్రిగా ఉన్న సమయంలో అమిత్ షా అరెస్టయిన అంశాన్ని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ లేవనెత్తారు. దీన్ని అమిత్ షా ఖండిస్తూ అరెస్టుకు ముందే నైతిక కారణాలతో తాను రాజీనామా చేశానని, కోర్టు నిర్దోషిగా ప్రకటించాకే ప్రభుత్వంలో చేరానని స్పష్టంచేశారు. తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ, రాజ్యాంగ పదవుల్లో కొనసాగడం తగదని హితవు పలికారు.

### జేపీసీకి సిఫార్సు

ప్రతిపాదిత బిల్లులను అమిత్ షా, సంయుక్త పార్లమెంటరీ కమిటీకి సిఫారసు చేశారు. ఈ బిల్లులపై విపక్ష సభ్యులకు అభ్యంతరాలుంటే జేపీసీకి వెల్లడించాలని సూచించారు. ఈ క్రమంలో ప్రతిపక్షాల నిరసనలు తెలిపాయి. ఈ గందరగోళం మధ్యలోనే అమిత్ షా మూడు బిల్లుల కోసం ప్రవేశపెట్టిన తీర్మాణానికి లోక్‌సభ ఆమోదం తెలిపింది. దీంతో విపక్షాలు వెల్‌లోకి దూసుకురాగా, సభ వాయిదా పడింది. అయినప్పటికీ ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనలు చేశారు.ఇక ఈ బిల్లులు ప్రకారం, ఐదేళ్ల జైలు శిక్ష పడే కేసుల్లో వరుసగా 30 రోజులు అరెస్ట్ లేదా నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లేదా మంత్రులు 31వ రోజున తమ పదవిని కోల్పోతారు. ఒకవేళ ఎవరైనా మంత్రి పదవిలో ఉండి అరెస్టైతే వారిని తొలిగించేందుకు 30 రోజుల్లోపు రాష్ట్రపతికి ప్రధాని సిఫారసు చేయకపోయినా 31వ రోజు సదరు మంత్రి పదవిని కోల్పోతారు. ఒక వేళ ప్రధాని 30 రోజుల పాటు అరెస్టైతే ఆయన 30 రోజుల్లోపు రాజీనామా చేయకున్నా 31వ రోజున పదవి కోల్పోతారు.



## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా

# సీపీ రాధాకృష్ణన్ నామినేషన్

మొదటి పేజీ తరువాయి...

పత్రాలపై ఎన్డీఏ నేతలు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు నాయకులు హాజరయ్యారు. అయితే లోక్‌సభ, రాజ్యసభ ఎలక్ట్రోరల్ కాలేజీ ప్రకారం ఎన్డీఏకు సంపూర్ణ బలం ఉంది. కాబట్టి ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ విజయం లాంఛనమే. కానీ ఉపరాష్ట్రపతి ఎన్నికను ఏకగ్రీవం చేయాలని అధికారపక్షం ప్రయత్నాలు చేస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రాజ్‌నాథ్ కాల్ చేశారు. అయితే విపక్ష పార్టీలు కూడా తమ అభ్యర్థిని ఇప్పటికే ప్రకటించాయి. ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని బరిలోకి దించాయి. దీంతో ఎన్నిక అనివార్యంగా కనిపిస్తోంది. కాగా, మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అకస్మాత్తుగా రాజీనామా చేసిన తరుణంలో ఎన్డీఏ తదుపరి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ ఎంపికయ్యారు. ఈమేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదివారం వెల్లడించారు. బీజేపీ పార్లమెంటరీ బోర్డు ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాని మోదీ, అమిత్‌షాతో సహా సీనియర్ నాయకులు పాల్గొని ఆ నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత పార్లమెంటులోని బాలయోగి ఆడిటోరియంలో మంగళవారం జరిగిన ఎన్డీఏ కూటమి ఎంపీల సమావేశంలో రాధాకృష్ణన్‌ను మోదీ పరిచయం చేశారు. ఆయన సుదీర్ఘ ప్రజా జీవితాన్ని కొనియాడారు. అనంతరం ఆయనను ప్రధాని, కేంద్ర మంత్రులు సన్మానించారు. మోదీ తన ప్రసంగంలో వివిధ పార్టీలకు, ముఖ్యంగా ప్రతిపక్షాలకు, రాధాకృష్ణన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా చూసుకోవడానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఉపరాష్ట్రపతిగా ఆయన ఎన్నిక మొత్తం దేశానికి ఆనందదాయకమైన విషయమని అన్నారు. కాగా, ఉపరాష్ట్రపతి ఎన్నికలు సెప్టెంబర్ 9న జరగనున్నాయి. రాజ్యాంగం ప్రకారం ఉప రాష్ట్రపతి పదవీకాలం ఐదు సంవత్సరాలు. పార్లమెంటు ఉభయ సభల ఎంపీలతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ద్వారా ఉపాధ్యక్షుడిని ఎన్నుకుంటారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 64, 68 నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు

### పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు

కూకట్‌పల్లి, ఆగస్టు 20 (నమస్తే ఉదయం)భారత రత్న, మాజీ భారత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81 వ జయంతి సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తో కలిసి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొట్టిముక్కల వెంకటేశ్వరరావు మూసాపేట్ డివిజన్ లో, కెపిహెచ్బి రాజీవ్ సర్కిల్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి వారికి ఘనంగా నివాళులర్పించారు.

## హైదరాబాద్‌లో మరో

# భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం

### ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో బురిడీ

### సుమారు 850 కోట్లు వసూలు చేసినట్లు గుర్తింపు

**హైదరాబాద్, ఆగస్టు 20 (నమస్తే ఉదయం)**

హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం వెలుగుచూసింది. మాదాపూర్‌లో ఆధారంగా పనిచేసిన ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో పెట్టుబడిదారులను మోసగించిన ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం ప్రకారం, 3200 మందికి పైగా బాధితుల నుండి సుమారు 850 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు- అధికారులు గుర్తించారు. పెట్టుబడులు అన్నీ సురక్షితంగా ఉంటాయని, స్టాక్ మార్కెట్‌లో పెట్టితే అధిక లాభాలు వస్తాయని మాయమాటలు చెప్పి డిపాజిటర్లను ఆకర్షించారు. పెట్టుబడిదారుల నుండి సేకరించిన డబ్బును నిజమైన పెట్టుబడులుగా మార్చకుండా, నకిలీ అకౌంట్లలోకి మళ్లించారు. స్టాక్ మార్కెట్‌లో బలమైన కంపెనీల ద్వారా లాభాలు వస్తాయని ప్రచారం చేసినప్పటికీ, వాస్తవానికి మొత్తం మోసపూరిత కార్యకలాపమేనని అధికారులు ధృవీకరించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఏవి సొల్యూషన్స్ డైరెక్టర్ గడ్డం వేణుగోపాల్ను పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే ఐఐటి క్యాపిటల్ -టెక్నాలజీస్ ఎం.డి శ్రియస్ పాల్ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఏవి సొల్యూషన్స్‌కి అనుబంధంగా దాదాపు 10 షెల్ కంపెనీలు ఏర్పాటు- చేసినట్లు- దర్యాప్తులో తేలింది. ఈ కంపెనీల ద్వారా దేశంలో సేకరించిన నిధులను విదేశాలకు తరలించినట్లు- అధికారులు గుర్తించారు. ఏవి సొల్యూషన్స్, శ్రీనివాస అనల్టిక్, ట్రేడ్బుల్ -టె-క్నాలజీ, ఐఐటి క్యాపిటల్ -టె-క్నాలజీ పేర్లతో డబ్బులు వసూలు చేసినట్లు- సమాచారం. ఈ సంస్థలు తమను ఇఊ ఞూ, ఊ ఞూఇఒ లో నమోదు అయిన కంపెనీలుగా ప్రచారం చేసుకొని ప్రజలను నమ్మించారు. కానీ వాస్తవానికి పెట్టు-బడులు అన్నీ మోసపూరిత పథకాలే. పలు రాష్ట్రాల్లో కూడా ఈ కంపెనీలు ఇలాంటి మోసాలకు పాల్పడినట్లు- తెలుస్తోంది.

# బుద్వేల్ శ్రీ ఈదమ్మ, పోచమ్మ దేవాలయాల పునర్నిర్మాణ పూజలు



బుద్వేల్ ఈదమ్మ, పోచమ్మ దేవాలయం పునః ప్రతిష్ఠ కార్యక్రమం లో పాల్గొన్న భక్తులు



పూజలలో మహిళా భక్తులు

బుద్వేల్, ఆగస్టు 20(నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ లోని పూరాతన శ్రీ ఈదమ్మ, పోచమ్మ దేవాలయాల పునర్నిర్మాణ పూజలు బుధవారం వేద పండితుల మం త్రోచ్ఛరణల మధ్య భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రేపల్లే రాజు శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో వెసెల్ల గ్రూప్ అఫ్ కంపెనీస్ అధినేత శివానందరెడ్డి, సంస్థ సిబ్బంది దయానంద్, కార్పోరేటర్లు తోకల శ్రీనివాస్ రెడ్డి, జయప్రకాశ్, మాజీ కౌన్సిలర్లు కెఎస్ దయానంద్, వై శ్రీధర్ తో పాటు వివిధ పార్టీల నాయకులు కోరని బాల్ రాజ్, కోరని సదానంద్, బొక్క ప్రభాకర్ రెడ్డి, రగడంపల్లి శ్రావన్, బొక్క బాల్ రెడ్డి, వి.లలిత్, వనం నర్సింహ్మా, పెండ్యాల శ్రీధర్ కోరని మహేశ్, రజనీకాంత్ గౌడ్, బుబారావు. రామక్రిష్ణ కోరని రమీందర్. కోరని నరేందర్ లు పాల్గొన్నారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పూజలలో పాల్గొన్నారు. అతి పురాతన మైన బుద్వేల్ శ్రీ ఈదమ్మ, పోచమ్మ దేవాలయాల పునర్నిర్మాణంతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుం దన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



పూజలలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వారి నుద్దేశించి మాట్లాడుతున్న రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్

## నూటికి నూరు శాతం అక్షర రాస్యత సాదించడానికి ఉల్లాస్ కార్యక్రమం

బుద్వేల్, ఆగస్టు 20(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ మండలంలో వెయ్యి మంది చదువు రాని వారిని గుర్తించి వారికి పేరు, బస్సు నెంబరు, ఫోన్ నెంబర్లు రాసే విదంగా చదువు చెప్పడానికి కృషి చేస్తున్నామని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ తెలిపారు. బుధవారం రాజేంద్రనగర్ మండల వనరుల కేంద్రంలో అండర్ స్టాండింగ్ అఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ ( ఉల్లాస్ ) కార్యక్రమంలో బాగంగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రంగారెడ్డి జిల్లా లో లక్ష మందికి చదువు చెప్పడానికి టార్గెట్ గా ఉల్లాస్ కార్యక్రమానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రామ్ (ఎన్ఐఎల్పీ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. చదువురాని వారు. ఒకటవ తరగతి నుంచి మూడవ తరగతి వరకు చదువుకున్న వారిని గుర్తించి వారికి నిజ జీవితంలో ఉపయోగపడే చదువును నేర్పించడం జరుగుతుందన్నారు. అందుకోసం చదువుకున్న వారి సహకారం తీసుకుంటున్నా మన్నారు. వయోజన విద్య తరహాలో ఈ కార్యక్రమం ఉంటుం దన్నారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. మొదటి విడతలో వెయ్యిమందికి చదువు నేర్పించడం జరుగుతుందని, ఆ తర్వాత దశల వారిగా ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. నూటికి నూరు శాతం అక్షర రాస్యత సాదించే కార్యక్రమంలో బాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమానికి చదువుకున్న ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. బుధవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా సీఎంఓ వెంకటేశ్ సందర్శించి సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్లు సి. శ్రీనివాస్ రెడ్డి , అల్లివెల్లి, వీఆర్పీలు రవీందర్ రెడ్డి , రాజు, శ్రీనివాస్, కృష్ణ లతో పాటు జీహెచ్ఎంసీ రీసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.



వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య ను కలిసి వినతి పత్రం అందచేస్తున్న టాసా ప్రతినిధులు, శాస్త్రవేత్తలు

## ప్రమోషన్ల నిరాకరణ, శాస్త్రీయత లేని స్కోర్ కార్డు రూపకల్పన సరైంది కాదు : టాసా

బుద్వేల్, ఆగస్టు 20(నమస్తే ఉదయం) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రమోషన్ల నిరాకరణ, శాస్త్రీయత లేని స్కోర్ కార్డు రూపకల్పన గత మూడు నెలలుగా ఉద్యోగులలో తీవ్ర అసంతృప్తిని రగిలిస్తుందని తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం (టాసా) ప్రతినిధులు అన్నారు. ఈ మేరకు బుధవారం వ్యవసాయ వర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ లను టాసా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కె. పవన్ చంద్రారెడ్డి, డాక్టర్ సల్లా సౌజన్య, ఉపాధ్యక్షులు డాక్టర్ జె కమలాకర్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ రమేశ్, కోశాధికారి డాక్టర్ పి.ప్రశాంత్, డాక్టర్ సంపత్, డాక్టర్ సాయికుమార్. డాక్టర్ సంధ్యాకిషోర్ శాస్త్రవేత్తలు కలసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మీడియా కు విడుదల చేసిన ప్రకటనలో వర్శిటీలో పనిచేస్తున్న బోధన సిబ్బందిసంక్షేమం కోసం పాటు పడే నిర్ణయాలు తీసుకోవడం మంచిదన్నారు. సహేతుకత, విశ్వసనీయత లేని అసంబద్ధ స్కోర్ కార్డు రూపకల్పన వల్ల విశ్వవిద్యాలయ నిరంతర అభివృద్ధికి పాటు పడే ఉద్యోగులు ప్రమోషన్లలో నిరాకరణకు గురి కావాల్సి వస్తుందన్నారు. ఉద్యోగుల విన్నపాలను బుట్టదాఖలు చేస్తు న్యాయ మైన సమస్యలను పరిష్కరించకుండ తీవ్ర జాప్యం చేస్తు ఉద్యోగులలలో వివిధ స్థాయిల మధ్య తీవ్ర అంతరాలను కలిగిస్తున్నారన్నారు. విశ్వవిద్యాలయ బోధన సిబ్బంది కొరత, మౌలిక వసతుల లేమిని అర్థం చేసుకోకుండ ప్రపంచ స్థాయి ర్యాకింగ్ల అనే లక్ష్యాలతో కాలదూరమైన లక్ష్యాలను ఏర్పరుచుకుని ఈ రోజు ప్రమోషన్ల నిరాకరణ, నూతన స్కోర్ కార్డు రూపకల్పన తీవ్ర చర్చనీయాంశమైందన్నారు. ఈ స్కోర్ కార్డు విశ్వవిద్యాలయం లక్ష్యాలకు, భావ దృక్పదం కు సుదూరంగా ఉండటం వల్ల ఉద్యోగులలో తీవ్ర అలజడి, అసంతృప్తికి కారణమౌతుందన్నారు. విశ్వవిద్యాలయాన్ని జాతీయ, ప్రపంచ స్థాయిలో నిలబెట్టడానికి నిరంతరం కృషి చేస్తున్న బోధన సిబ్బందికి ప్రభుత్వం నుంచి బడ్జెట్ లేకపోవడం, మౌళిక వసతుల కొరత, అధ్యాపక, విద్యార్థి నిష్పత్తి పాటించకపోవడం బాధాకరమన్నారు. తీవ్ర ఒత్తిడిలో కూడా విశ్వవిద్యాలయం అభివృద్ధిని కాంక్షించే ఉద్యోగుల అభివృద్ధిని మెరుగుపరచాలని విశ్వవిద్యాలయం వైస్ చాన్సరల్ ను కోరుతున్నామన్నారు. శాస్త్రీయత, హేతుబద్ధత, కాలానుగుణ స్కోర్ కార్డును రూపొందించి సకాలంలో అమలు చేసి ఉద్యోగుల మన్ననలను పొందాలని టాసా, బోధన సిబ్బంది విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులను, ఉప కులపతి, రిజిస్ట్రార్ లను కోరడం జరుగుతుందన్నారు.




అగ్ని ప్రమాదం సంభవించిన ప్రేరణ క్రియేషన్స్ కార్యాలయం

## హైదర్‌గూడలో దీపం క్రింద పడి మంటలు

బుద్వేల్, అగస్టు 20 (నమస్తే ఉదయం): హైదర్ గూడ లోని ప్రేరణ ఆర్ట్ క్రియేషన్స్ ఆర్ట్ అకాడమీలో బుధవారం మంటలు చెలరేగి ఫర్నిచర్, వస్తువులు కాలి బూడిదయ్యాయి. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడలో ప్రీతి అనే మహిళ ప్రేరణ ఆర్జ్ క్రియేషన్స్ అర్ట్ అకాడమీ పేరుతో ఓ శిక్షణ సంస్థను నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం ఆమె తమ సంస్థ కార్యాలయంలో దేవుని ఫోటో దగ్గర దీపం వెలిగించి బయటకు వెళ్లారు. వచ్చి చూసే సరికి దీపం క్రింద పడి పక్కనే ఉన్న కాగితాలకు అంటుకుని మంటలు చెలరేగాయి. ఈ మంటలకు కిటికీలకు ఉన్న కర్టెన్, ఫర్నిచర్ తగులబడి పోయింది. స్థానికుల సహకారంతో అగ్ని మాపక శాఖకు ఫోన్ చేయగా ఫైరింజన్ వచ్చి మంటలను ఆర్పివేశారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం సంబవించలేదు.



మంటలు



వినాయక్ నగర్ కాలనీ లో పర్యటిస్తున్న మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## వినాయక్ నగర్ కాలనీలో కార్పొరేటర్ తోకల పర్యటన

బుద్వేల్, ఆగస్టు 20 (నమస్తే ఉదయం): వినాయకనగర్ గాయత్రీ మాత దేవాలయం పరిసరాలలో సీసీ రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయాన్ని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కి తెలియజేశారు. ఆయన బుధవారం వినాయకనగర్ కాలనీలో పర్యటించి గాయత్రి మాత దేవాలయం పరిసరాలలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ ఏఈ నర్సింహ్మ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ తో పాటు జలమండలి కి చెందిన లోక్నాథ్ లతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌళిక వసతుల కల్పన కు తన వంతు కృషి చేస్తానన్నారు. అధికారులు బస్తీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. మైలార్దేవుపల్లి లో నిరంతరం ప్రజల కోసం, వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నానన్నారు. కార్యక్రమంలో నాయకులు శశిధర్ రెడ్డి, మహేందర్, సాయి, షేక్ షావలి, చిన్నయ్య, తన్వీర్, శ్రీకాంత్ రెడ్డి, శంకర్ రెడ్డి , శివ, తాజుద్దీన్, మహబూబ్ పాషా, సమీర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



పీహెచ్‌డీ పట్టా అందుకుంటున్న డాక్టర్ రూపాదేవి

## శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పారశాల సీనియర్ ఉపాధ్యాయురాలు రూపాదేవీ కి డాక్టరేట్

బుద్వేల్, ఆగస్టు 20(నమస్తే ఉదయం):ఉస్మానియా విశ్వవిద్యాలయం 84వ స్నాతకోత్సవంలో శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న రూపాదేవి ప్రముఖ హింధీ రచయిత రాజేంద్రయాదవ్ కథా సాహిత్యంపై చేసిన పరిశోధనలకు గాను పీ హెచ్ డీ పట్టా పొందారు. వర్శిటీ చాన్సలర్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మె లుగారం చేతుల మీదుగా ఆమె డిగ్రీ పట్టాను తీసుకున్నారు. రుపాదేవి కథా సాహిత్యంపై చేసిన పరిశోధనలకు పీ హెచ్ డీ పట్టా పొందడం సంతోషకరం అని శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆమెను అభినందనలతో ము ంచెత్తారు.

## సహజరంగుల వాడకం ఆరోగ్యానికి, పర్యావరణానికి మంచిది డాక్టర్ డి.రాజిరెడ్డి

బుద్వేల్ ఆగస్టు 20(నమస్తే ఉదయం): ఉద్యాన పంటల ద్వారా పూలు, పండ్లు, బెరడులు, ఆకులు ఉపయోగించి పర్యావరణ రహిత సహజరంగులను తయారు చేసి వస్త్ర, ముద్రణ, పేపర్, సౌందర్య, అహార, హెర్బల్ పరిశ్రమలలో విస్తృతంగా వాడుకోవచ్చని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాలలో బుధవారం ఇండియన్ వుమెన్ సైంటిస్ట్ అసోసియేషన్ హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో బోర్డ్ ఆఫ్ రీసెర్చ్ ఇన్ న్యూక్లియర్ సైన్స్ మద్దతుతో సహజ రంగుల పునరుద్ధరణ పై పాపులర్ సైన్స్ లెక్షర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ దండ రాజిరెడ్డి మాట్లాడుతూ, రసాయన రంగులు ఆరోగ్యానికి, పర్యావరణానికి హానికరమని హెచ్చరించారు. హెూలీ రంగులు, గణపతి విగ్రహాల తయారీలో కూడా సహజ రంగుల వాడకాన్ని ప్రోత్సహిం చాలన్నారు. ప్రధాన వక్త డాక్టర్ ఎ. శారదాదేవి మాట్లాడుతూ, సహజ వనరులను ఉపయోగించి పర్యావరణ రహిత రంగులను తయారు చేసి స్థానికుగా సేకరించి మార్కెట్ ద్వారా ఆదాయం పొందవచ్చున్నారు. గ్రామీణ ప్రజలు, విద్యార్థులు సహజ రంగుల తయారీలో పాల్గొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎ భగవాన్, డీన్ డాక్టర్ జే చీనా, పూర్వ డీన్లు డాక్టర్ విజయ ఖాదర్, డాక్టర్ శారాధా దేవి, ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ బాంజీ, డాక్టర్ కల్పన శాస్త్రీ, డాక్టర్ పద్మజ, డాక్టర్ సత్యవాణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సహజరంగుల ప్రోత్సహంలో సుదీర్ఘ కాలం పనిచేసిన విశ్రాంత శాస్త్రవేత్తలు డాక్టర్ విజయా జాదర్, డాకర్ ఎ. శారధాదేవి లను ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి సన్మానించారు.



సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ దండ రాజిరెడ్డి



పాల్గొన్న విద్యార్థులు, శాస్త్రవేత్తలు

## రసాయన ఎరువులకు ధీటుగా

# నానో యూరియాతో ప్రయోజనాలు

**నానో తో పర్యవరణ పరిరక్షణ**

**పోషక విలువల సామర్థ్యం ఎక్కువ**

**నేలకు, పంట కు మేలు**

**రైతుల్లో చైతన్యం రావాలి**

**యూరియా సరఫరా సాఫీగా సాగాలి**

**ఆయిల్ పామ్ సాగు పెరగాలి**

**మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను కూడా పండించాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నానో యూరియా పై అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

జనగామ, ఆగష్టు 20 ( నమస్తే ఉదయం):నానో యూరియా తో అనేక ప్రయోజనాలు ఉన్నాయని రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.కొరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులకు నానో టెక్నాలజీ పైన బుధవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సాంప్రదాయ యూరియా వాడటం వల్ల పర్యవరణ కాలుష్యం, భూగర్భ జల వనరులకు ఇబ్బంది కలగడమే కాకుండా , నేలకు కూడా చాలా నష్టం కలుగుతుందన్నారు. నానో యూరియా అనేది నానోటెక్నాలజీ సహాయంతో తయారు చేయబడిన ద్రవ రూపంలో ఉండే ఎరువు.దీనిని వాడకం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. నానో యూరియా మొక్కలకు సమర్థవంతంగా నత్రజనిని అందిస్తుందని , పంట దిగుబడిని పెంచడంలో సహాయపడుతుందన్నారు. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా తక్కువ మొత్తంలో వాడడం వల్ల..ఇది మట్టి, నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందన్నారు. అధిక దిగుబడి తో పాటు మెరుగైన పోషక విలువలతో కూడిన పంటలను పండించడానికి నానో యూరియా సహాయపడుతుందన్నారు. నానో యూరియా ద్రవ రూపంలో ఉండటం వల్ల, రవాణా, నిల్వ చేయడం సులభతరమన్నారు. క్షేత్ర స్థాయిలో రైతుల తో సమావేశం ఏర్పరచి.. నానో యూరియా వాడకం పైన విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. పంటలకు రసాయన ఎరువులు వేస్తేనే దిగుబడులు వస్తాయన్న ఆలోచనలో రైతులు ఉన్నారని,పంట ఆరోగ్యం, నాణ్యమైన ఉత్పత్తికి పచ్చిరొట్ట, సేంద్రియ, జీవన ఎరువులు ఎలా ఉపయోగపడతాయో నానో యూరియా కూడా అంతేనని అధికారులు రైతులకు వివరించాలన్నారు.పంటలకు పోషకాలు అందించడంలో రసాయన ఎరువులకు ధీటుగా నానో ఎరువులు పనిచేస్తయన్నారు.సంప్రదాయ యూరియా నత్రజని వాయువుగా మారి వాతావరణంలోకి విడుదలై పర్యావరణానికి హాని చేస్తుందని,రసాయన యూరియా అధిక వాడకం వల్ల పొటాష్,పాస్పరస్ లభ్యతనుతగ్గిస్తుందని.నత్రజనిని వేగంగా విడుదల చేసే సంప్రదాయ యూరియా కంటే.. నానో యూరియా బెటర్ అని కలెక్టర్ తెలిపారు. సారవంతమైన నేలను కాపాడుకోడానికి నానో ఎరువుల వాడకం మంచిదని.... నానో సాంకేతికపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు.అనంతరం యూరియా సరఫరా గురించి మాట్లాడుతూ జిల్లా లో సరిపడా యూరియా నిలవలు ఉన్నాయని.. ప్రతీ వారం దాదాపు 200 నుండి 300 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని దీనిని క్షేత్ర స్థాయి లో సాఫీగా సరఫర అయ్యేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. అయిల్ పామ్ పంటలు సాగు అయ్యేలా అలాగే సంప్రదాయ పంటలతో పాటు రైతులు లాభదాయకమైన, మార్కెట్ లో డిమాండ్ లో ఉన్న ఇతర పంటలను కూడా సాగు చేసే విధంగా వ్యవసాయ అధికారులు అవగహన కల్పించాలన్నారు. ముఖ్యంగా మార్కెట్లో గిరాకీ ఉన్న పంటలు మిల్లెట్స్, వేరుశనగ, పెసర, శనగ, నువ్వులు, అల్లం తదితర పంటలకు మార్కెట్‌లో మంచి గిరాకీ కలిగి ఉన్నాయన్నారు. పండ్ల తోటలు, కూరగాయల సాగు కూడా ఎంతో లాభాదయాకమని..అలాగే వాణిజ్య పంటల పైన రైతుల దృష్టి మళ్లేలా వ్యవసాయ శాఖ అధికారులు క్లస్టర్ లెవల్ లో సమావేశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, జిల్లా ఉద్యనవన శాఖ అధికారి శ్రీధర్ , ఏ డి ఏ లు, మండల వ్యవసాయ అధికారులు, ఏ ఈ ఓ లు, కొరమండల్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు



# కృష్ణమ్మ ఉగ్రరూపం

**జూరాలకు భారీగా వస్తున్న వరదప్రవాహం**

**44 గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేసిన అధికారులు**

**నదీపరిహార ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు**

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 20(నమస్తే ఉదయం)మహారాష్ట్ర, కర్ణాటక ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో పాటు కర్ణాటక జలాశయాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వరద కృష్ణమ్మా ఉగ్రరూపం దాల్చింది. కృష్ణా బేసిన్‌లో కురుస్తున్న భారీ వర్షాలతో కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు వరద పోటెత్తుతున్నది. దీంతో కర్ణాటకు జలాశయాల నుంచి భారీగా వరద నీరు జూరాల జలాశయానికి అక్కడి అధికారులు విడుదల చేస్తున్నారు.ఎగువన కర్ణాటకలోని ఆల్మట్టి ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 129.72 టిఎంసిలకుగాను 111.59 టీఎంసీలు ఉండగా, రిజర్వాయర్‌కు 1,14,591 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. దిగువకు 1,89,889 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. నారాయణపూర్ జలాశయంలో 37.64 టీఎంసీలకుగాను 32.52 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ప్రాజెక్టుకు 1,83,679 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా నమోదు కాగ 2,05,453 క్యూసెక్కుల కృష్ణానదిలోకి విడుదల చేస్తున్నారు. బుధవారం సాయంత్రానికి కర్ణాటక జలాశయాల నుంచి జూరాలకు 2,92,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా జూరాల 44 గేట్ల తెరిచి దిగువకు 3,22,179 క్యూసెక్కులు వదిలారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 6.585 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. విద్యుత్ ఉత్పత్తికి 10,663 క్యూసెక్కులు వినియోగిస్తున్నారు. జూరాల కు వరద ప్రవాహం క్రమంగా పెరుగుతుండటంతో జూరాల అధికారులు అప్రమతమై ప్రాజెక్టు కు వస్తున్న వరదను అలాగే దిగువకు విడుదల చేస్తున్నారు. కాగా మరో వారం రోజుల పాటు వరద ప్రవాహం ఇలాగే కొనసాగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. జూరాల ప్రాజెక్టు నుంచి దిగువకు నీటిని విడుదల చేస్తుండటంతో లోతట్టు,నదీపరిహార ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.



## యూరియా కోసం రైతులు బారులు

కేటిదొడ్డి, ఆగస్టు20(నమస్తే ఉదయం)రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు. కేటిదొడ్డి మండలం పాతపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘానికి యూరియా వచ్చిన విషయం తెలుసుకుని పాతపాలెం, ఈర్లబండ, గంగన్ పల్లి,మైలగడ్డ, యర్సన్ దొడ్డి, చింతలకుంట,కొండాపురం, ఇర్కిచేడు తదితరల గ్రామాల నుంచి పెద్దఎత్తున రైతులు తరలివచ్చారు. అధికారులు వారిని క్యూలో నిల్చోబెట్టి, పోలీసుల బందోబస్తు మధ్య ఒక్కో ఆధార్‌కార్డుకు రెండు బస్తాలు ఇవ్వడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ఒక ఆధార్ కార్డుకు రెండు బస్తాల యూరియా చొప్పున రైతులకు యూరియా పంపిణీ చేసినప్పటికీ కొంతమంది రైతులకు మాత్రమే యూరియా దొరికింది. దీంతో చాలామంది రైతులకు యూరియా దొరకలేదు. అధికారుల నిర్లక్ష్యం మూలంగానే మండలంలో యూరియా సరఫరా డిమాండ్ మేరకు జరగడం లేదని రైతుల ఆందోళన వ్యక్తం చేశారు. కేటిదొడ్డి మండలంలో వరి, పత్తి పంటలు సాగు చేశారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు భూగర్భ జలాలు పెరగడంతో వరి పంటకు పత్తి పంటకు యూరియా మందు వేసే సమయం దాటిపోతుంది వెంటనే యూరియా సరఫరా అయ్యేలా చూడాలని రైతులు కోరుతున్నారు. విషయం తెలుసుకున్న కేటిదొడ్డి మండల నాయకులు వెంకన్న గౌడ్ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. పాతపాలెం పీఏసిఎస్ సెంటర్ కు అదనంగా యూరియా కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, వ్యవసాయ అధికారులతో మాట్లాడి పాతపాలెం సెంటర్ కు అదనంగా 2టన్నుల యూరియాను కేటాయించారు. దీంతో యూరియా నిల్వల ఆధారంగా రైతులకు యూరియాను పంపిణి చేశారు.



## శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి 1,01,116 రూపాయల విరాళం

కొత్తకోట, ఆగస్టు 20(నమస్తే ఉదయం) కొత్తకోట పట్టణంలో నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి కర్ణాటక రాష్ట్రం రాయచూర్ కి చెందిన పోలిశెట్టి రాజేశ్వరి అశోక్ బాబు దంపతులు వారి కుమారులు పోలిశెట్టి దీప్తి సంతోష్ కుమార్ దంపతులు , పోలిశెట్టి శ్రుతి సంపత్ ల మనుమలు శోభిత్ , చాతుర్య , ప్రవస్థీ , జశ్రిత గార్లు 1,01,116/- ( ఒక లక్ష ఒక్కవేయ్యి నూట పదహారు రూపాయలు ) విరాళాన్ని అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు ధూపం నాగరాజు , సత్యం సాగర్ ,వేముల సుధాకర్ రెడ్డి , లక్ష్మీ నారాయణ యాదవ్ , కవీంధర్ రెడ్డి , గోవింద్ , భీమ కిశోర్ లకు అందజేశారు. ఈ సందర్భగా అయ్యప్ప సేవాసమితి సభ్యులు వారి కుటుంభ సభ్యులను శాలువాతో సన్మానించి ధన్యవాదములు తెలిపారు

## వడిచర్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**తల్లిదండ్రులు మృతి - ఇద్దరు పిల్లలు క్షేమం**



వడిచర్ల రోడ్డు ప్రమాదంలో కారులో మృత దేహాలు

జనగామ, ఆగష్టు 20 (నమస్తే ఉదయం): జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం వడిచర్ల గ్రామంలోని సూర్యాపేట - జనగామ జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం బుధవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ లోని పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మనుబోలు మండలం వడ్లపూడి గ్రామానికి చెందిన దద్దోలు సురేష్ అతని భార్య దివ్య తమ ఇద్దరు పిల్లలతో కలిసి నెల్లూరు నుండి కరీంనగర్ కు ఏపీ 40 డిఎం 0456 నెంబర్ గల బోలేరా కారులో ప్రయాణిస్తున్న క్రమంలో జిల్లాలోని వడిచర్ల గ్రామం నుండి వెళుతుండగా దద్దోలు సురేష్ నిద్ర మత్తులో కారు డ్రైవింగ్ చేస్తూ కల్వర్టును ఢీ కొట్టడంతో భార్య భర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటనలో స్వల్ప గాయాలతో పిల్లలు మోక్షజ్ఞ, లోక్షణ ప్రమాదం నుంచి బయటపడ్డారు. నిద్రమత్తే ప్రమాదానికి కారమణమని తెలిసింది. మృతుడు కరీంనగర్ లోని గ్రానైట్ కంపెనీలో గ్రానైట్ మార్కర్ గా పని చేస్తున్నట్లు ప్రాథమిక సమాచారం ప్రమాదానికి కారణాలు గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. లింగాల ఘనపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మార్వాడి గో బ్యాక్

**మార్వాడి నకిలీ దందాలపై గొంతు ఎత్తి పాట పాడిన గోరేటి బి సి నాయకుడు రమేష్ అన్న కి ధన్యవాదములు**

**ఈ రాష్ట్రము లో ఓటు లేని వాళ్ళు ప్రస్తుత వ్యాపారం చేస్తున్న స్థలం లో ఏ పార్టీ ఎమ్మెల్యే గెలుస్తే అ పార్టీ ఎమ్మెల్యే లకు బొక్కేలు, స్వీట్స్ ఇస్తూ డ్రామాలు**

**తెలంగాణలో మార్వాడి పెత్తనము పోవాలి నకిలీ దందాలు ఖథము అవ్వాలి**

**రేపు 22 కి తెలంగాణ బందుకు పిలుపు ఇచ్చిన ఓయు జెఏసి కి తరలిరావాలి.**

**మాదిగ ఓయూ జేఏసీ వనపర్తి జిల్లా అధ్యక్షులు జనంపల్లి కిరణ్**



కొత్తకోట, ఆగస్టు 20 ( నమస్తే ఉదయం) గుజరాత్, రాజస్థాన్ నుండి వలస వచ్చి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఆర్థిక సామ్రాజ్యం ఏర్పర్చుకున్న గుజరాత్, రాజస్థాన్ వ్యాపార నాయకులను దోపిడీ దారులను వెళ్లగొట్టాలని మాదిగ ఓయూ జేఏసీ వనపర్తి జిల్లా అధ్యక్షులు జనంపల్లి కిరణ్ పిలుపునిచ్చారు . తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల మార్వాడి పెత్తందారులు దళిత వ్యక్తిని హింసించి కొట్టడం పట్ల మాదిగ ఓయూ జేఏసీ తీవ్రంగా ఖండిస్తూ బుధవారం కొత్తకోటలోని అంబేద్కర్ విగ్రహానికి , కొత్తకోట మెజిస్ట్రేట్ తహసిల్దార్ కి వివిధ సంఘాల నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గుజరాత్, రాజస్థాన్ ప్రాంతాలు వదిలి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో వ్యాపారాలు చెయ్యడం ద్వారా మా ప్రాంత వ్యాపారాలకు తీవ్ర అన్యాయం, నష్టం జరుగుతుందని మండిపడ్డారు. వ్యాపారంలో నకిలీ సరుకులు, వస్తువులు తెచ్చి తక్కువ ధరలకు అమ్మడం దీని ద్వారా మా వ్యాపారాలు దెబ్బతిన్తున్నాయని వివరించారు. తెలుగు రాష్టంలో మార్వాడి వ్యవస్థ స్థవరాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారం, రాజకీయం, పెట్టుబడులు తదితర రంగాల్లో రానిస్తూ మా ప్రాంత వ్యాపారస్తుల నోర్లు ముయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్వాడి వ్యవస్థ ఇక్కడ నుండి వదిలిపోవాలని లేకపోతే మిమ్మల్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. డబ్బు, పేరు, పలుకుబడి ఉందని దళితులపై మీ ప్రతాపం చూపిస్తే బిడ్డ ఖాబర్దార్ అని హెచ్చరించారు. మీ వల్లే మా రాష్టంలో ఆర్థిక లోటు ఏర్పడిందని, ఇక్కడ వ్యాపారంలో దోచుకున్న సోమ్మంతా మీ గుజరాత్, రాజస్థాన్ కు తరలించి మా ఆర్థిక వ్యవస్థను దెబ్బతిస్తున్నారని మండిపడ్డారు. ఈ నెల 22 న ఉస్మానియా ఓయూ జేఏసీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్టంలో నిరసనలు, ర్యాలీలు నిర్వహిస్తామని దానికి అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు అదే విధంగా కార్యక్రమం లో పాల్గొన్న సి పి ఎం సీనియర్ నాయకులు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతు... సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీలపై మార్వాడిళ్ళు చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించారు ఈ రాష్ట్రంలో నకిలు వస్తువులను అమ్మడమే కాకుండా బేగంబజార్లలో అమ్ముతున్న కల్తీ వస్తువులను తెచ్చి ఇక్కడ ఉన్న అమాయకమైన ప్రజల జీవితాలతో చలగాటమాడుతున్నారని వారన్నారు మా గ్రామం మా మండలం మా జిల్లాలో వాళ్ల పెత్తనం చాలా ఇస్తే సహించేది లేదన్నారు మార్వాడి దోపిడీదారులను ఈ రాష్ట్రం నుంచి వెళ్ళగొట్టేంతవరకు ఉద్యమం ఉధృతం చేస్తామని వారి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మద్దతు తెలిపిన దళిత సంఘాల నాయకులు బి వికాస్ , బి, మహేష్ , జె కె ప్రసాద్ , ఎన్ ప్రణీత్ ,శ్రీకాంత్ , మణి కుమార్, శేఖర్, సృజన్, రాజ్ కుమార్, నవీన్ గిరిజన సంఘాలు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ వైద్యం వికటించి బాలిక మృతి



గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20(నమస్తే ఉదయం) ఆర్ఎంపీ వైద్యం వికటించి బాలిక మృతి చెందిన ఘటన బుధవారం గట్టు మండలం ఆలూరు గ్రామంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆలూరు గ్రామానికి చెందిన ఓ పాపకు(5) జ్వరం రాగ స్థానికంగా ఉన్న ఆర్ఎంపీ నర్సింహ్మా చికిత్స కేంద్రానికి తీసుకెళ్లారు. హై పవర్ కలిగిన ఇంజెక్షన్ లు ఇవ్వడంతో పాపకు సీరియస్ అయింది. పాపను మెరుగైన చికిత్స కోసం గద్వాలకు తరలిస్తున్న క్రమంలో మార్గమద్యలో మృతి చెందింది. ఆర్ఎంపీ నిర్లక్ష్యంతోనే పాప మృతి చెందిందని తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

# సర్కారుపై అన్నదాతల ఆగ్రహం







### యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

### మూడు రోజుల నుంచి తిప్పుతున్నారంటూ ఆరోపించిన అన్నదాతలు

### వెనుకటి రోజులు మళ్లీ వచ్చాయి

### యూరియా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్‌ది

### బీఆర్ఎస్ హయాంలో ఏనాడూ యూరియా కొరత రాలేదు: బీఅర్ఎస్ ఇంచార్జి బాసు హన్మంతునాయుడు

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 20(నమస్తే ఉదయం)వర్షాలు కురుస్తున్నాయని రైతుల్లో వెల్లివిరిసిన ఆనందం%ొ% అంతలోనే ఆవిరైపోయింది. నాట్లు వేసుకున్న రైతులు పాట్లు పడాల్సి వస్తున్నది. ప్రభుత్వం సరిపడా ఎరువులు సరఫరా చేయకపోవడంతో రైతాంగమంతా రంది పెట్టుకున్నది. యూరియా కొరత రైతన్నకు చుక్కలు చూపిస్తున్నది. సాగు పనులు మానుకొని పొద్దస్తమానం ఎరువుల కోసం పడిగాపులు కాసినా యూరియా బస్తాలు దొరకడం గగనం అవుతుందని రైతులు ఆందోళనకు దిగారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గద్వాల ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ చౌరస్తాలో అన్నదాతలు యూరియా కోసం ఆందోళనకు దిగారు. గద్వాల మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘం అధికారులు యూరియా అందించడం లేదని, మూడు రోజుల నుంచి తిప్పుతున్నారని అన్నదాతలు ఆరోపించారు. రైతులకు ఎలాంటి లింకులు లేకుండా యూరియాను అందజేయాలని, యూరియా కృతిమ కొరత లేకుండా చేయాలని అధికారుల దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కావడం లేదని అన్నారు. రైతులకు సరిపడే యూరియాను వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న గద్వాల పట్టణ మూడవ ఎస్సై జహంగీర్ వారికి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. రైతులు మాట్లాడుతూ వరి పంట చేతికి రావాలంటే ప్రస్తుతం యూరియా చల్లాలని లేకపోతే పెట్టుబడి మీదపడి అప్పులు పెరిగి తమకు చావు తప్పా మ రో మార్గం లేదని తమ గోడు వినిపించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ బాసు హన్మంతునాయుడు, నాయకులు గంజిపేట రాజు మద్దతు తెలిపారు. గద్వాల డీఎస్పీ వై.మొగులయ్య, సీఐ టంగుటూరి శ్రీను,ఎస్ఐలు అక్కడి చేరుకుని రైతులతో, నాయకులు సంప్రదింపులు చేసి శాంతింపజేసేందుకు యత్నించారు. జిల్లా వ్యవసాయ అధికారులతో చరవాణి ద్వారా సంప్రదించి యూరియాను కేటాయించాలని కోరారు. అనంతరం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చొరవతో 20టన్నుల యూరియాను గద్వాల పీఎసిఎస్ సెంటర్ కు కేటాయించారు. దీంతో అధికారులు రైతులకు యూరియా పంపిణి చేశారు.

#### కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనంతోనే ఇప్పుడు యూరియా కొరత: బీఆర్ఎస్ నాయకులు

రైతులు చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ బాసు హన్మంతునాయుడు, నాయకులు గంజిపేట రాజు, తదితరులు మద్దతు పలికారు ఈ సందర్భంగా బాసు హన్మంతునాయుడు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, నిరాదరణతో సాగు ముందుకు సాగడం లేదని ఆయన మండి పడ్డారు. జిల్లా వ్యాప్తంగా అన్నదాతలు వ్యవసాయ పనులు వదిలేసి.. ఎరువుల కోసం రోజుల తరబడి దుకాణాల ముందు పడిగాపులు కాస్తున్నారని, కొన్ని చోట్ల యూరియా దొరకపోవడం మరి కొన్ని చోట్ల కేవలం ఒక బస్తా యూరియా అందిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో ఏనాడు యూరియా కష్టాలు రైతులకు ఎదురు కాలేదని, బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల చేతగాని తనంతోనే ఇప్పుడు యూరియా కొరత ఏర్పడిందని ఆయన విమర్శించారు రేవంత్‌రెడ్డి పాలనలో వెనుకటి రోజులు మళ్లీ వచ్చాయని వాపోయారు.

#### రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది: గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాలలో యూరియా కోసం రైతులు నిరసన చేపట్టడంతో విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డీసిసిబి డైరెక్టర్ సుభాన్ అక్కడి చేరుకున్నారు. ఎమ్మెల్యే జిల్లా వ్యవసాయ అధికారులకు ఫోన్ చేసి వెంటనే యూరియా అందేలా కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వ్యవసాయ అధికారులు 20టన్నులు యూరియాను గద్వాల పీఎసిఎస్ ద్వారా పంపిణి చేయడానికి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జిల్లాకు కావాల్సిన యూరియా ప్రభుత్వం అందించడం జరిగిందని, అదనపు అవసరాల కోసం కూడా వ్యవసాయ అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందరికి యూరియా ఇవ్వడానికి ప్రభుత్వం చిత్త శుద్ధి తో కృషిచేస్తుందని ఆయన మీడియాకు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ అధికారులతో కావాల్సిన యూరియా అందించేందుకు కృషి చేస్తున్నామని గద్వాల ఎమ్మెల్యే తెలిపారు.



# ఆశా వర్కర్‌లకు నాణ్యమైన యునిఫామ్ ఇవ్వాలి

### జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20(నమస్తే ఉదయం) ఆశా వర్కర్ లకు గత 3 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్( సీఐటీయు అనుబంధం) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ,సునీత డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో, పట్టణం లోని వివిధ సబ్ సెంటర్ లలో స్థానిక వైద్యాధికారులకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గత 3 సంవత్సరాలుగా ఆశా కార్యకర్తలకు యూనిఫామ్స్ ఇవ్వకుండా పెండింగ్ లో ఉంచిందని విమర్శించారు. గతంలో ఇచ్చిన యూనిఫామ్స్ కూడ నాసిరకమైనవని అన్నారు. ఆశాలకు నాణ్యమైన యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.యూనిఫామ్ లేకుండా, మాములు దుస్తులతో ప్రజలకు సేవలు అందించడానికి వెళితే అధికార యంత్రాంగం యూనిఫామ్స్ ఉంటేనే విదులలోకి రండి లేకపోతే రావద్దని హెచ్చరికలు జారీ చేస్తున్నారని, యూనిఫామ్ తో విధులకు హాజరు కానివారి పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని వేదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు యూనిఫామ్స్ ఇవ్వకపోతే తాము ఎలా బాధ్యులమవుతామని ప్రశ్నించారు. ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం యూనిఫాం అందింవ్వని విషయం జిల్లా అధికార యంత్రాంగానికి తెలియదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం చేసే తప్పిదాలకు జిల్లా అధికార యంత్రాంగం తమల్ని వేధింపులకు గురి చేయడం సరికాదన్నారు.ఇంటింటికి తిరిగి సేవలు అందిస్తున్న తమకు కనీసం శాఖ పరంగా నాణ్యమైన బట్టలు కూడా అందించడం లేదని విమర్శించారు. తమ ఆత్మ గౌరవ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. క్షేత్ర స్థాయిలో గ్రామ పట్టణ ప్రాంతాలలో ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న తమ పట్ల ప్రభుత్వాలతో పాటు జిల్లా అధికార యంత్రాంగం సైతం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని విమర్శించారు.ప్రజలను కన్న బిడ్డల లాగా ఆదరిస్తూ వారి బాగోగులు చూస్తున్న తమకు కనీసం ప్రభుత్వం బట్టలు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆశాలకు ప్రసూతి సౌకర్యాలు కల్పించడంతో పాటు ఇప్పటి వరకు లేని ఆసుపత్రులలో వెంటనే ఆశాలకు రెస్ట్ రూమ్ లు ఏర్పాటు చేయాలనీ, ఇప్పటికే కేటాయించిన ప్రాంతాలలో ఇతరులకు ప్రవేశం ఉండకూడదని ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఆశాలకు యూనిఫామ్ అందజేసే విదంగా చర్యలు తీసుకోవాలని, అంతవరకు జిల్లా అధికార యంత్రాంగం ఆశాలను ఇబ్బందులకు గురి చేయరాదని లేని పక్షంలో దీర్ఘ కాల ఆందోళనలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు బేబీ, %ూ%. లక్ష్మి, మహేశ్వరమ్మ, వెంకటేశ్వరమ్మ, ఏసమ్మ, లలిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు అవసరమైన ఎరువులు అందేలా చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20(నమస్తే ఉదయం)రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు.బుధవారం ఐడిఓసీ కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయ శాఖ అధికారులతో రైతులు సాగు చేసిన పంటల విస్తీర్ణం,యూరియా నిల్వలు, విక్రయాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం జిల్లాలో నిలువగా ఉన్న 543 మెట్రిక్ టన్నుల యూరియాను పద్ధతి ప్రకారంగా అవసరం ఉన్న రైతులకి పంపిణీ చేయాలని, యూరియా పంపిణీలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాకు వచ్చే కొత్త యూరియా నిల్వలను పూర్తిగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారానే రైతులకు అందజేయాలని, ఇతర ఆగ్రో షాపులకు వాటిని కేటాయించరాదని ఆయన స్పష్టం చేశారు. గత సంవత్సరం యూరియా వినియోగ వివరాలను ఈ ఏడాది రికార్డులతో పోల్చి, అసాధారణంగా అధికంగా వినియోగం చూపిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రిటైల్ షాపులపై తప్పనిసరిగా విచారణ జరిపి వాస్తవ పరిస్థితులను నిర్ధారించాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 600 మెట్రిక్ టన్నుల యూరియాను ఎక్కువగా విక్రయించడం జరిగిందని, అయినప్పటికీ యూరియా కొరతకు గల కారణాలపై కలెక్టర్ సవివరంగా విచారణ నిర్వహించారు. యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకూడదని, ఎరువులు పక్కదారి పట్టకుండా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ హెచ్చరించారు. రైతులు కూడా తమకు అవసరమైనంత మేరకే ఎరువులు తీసుకోవాలని సూచించారు. కొత్తగా వచ్చే స్టాక్ ను కచ్చితంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు పంపిణీ చేయాలని, ఒకసారి తీసుకున్న రైతులు మళ్లీ మళ్లీ తీసుకోకుండా చూడాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద ఒక వ్యవసాయ విస్తీర్ణన అధికారిని నియమించి యూరియా సక్రమంగా పంపిణీ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, ఏడీఏ సంగీత లక్ష్మి, మండల వ్యవసాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఐటీ రంగానికి శ్రీకారం చుట్టిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ

### కొత్తకోట పట్టణ కేంద్రంలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలు

కొత్తకోట, ఆగస్టు 20(నమస్తే ఉదయం)దేశంలో ఐటీ రంగానికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ శ్రీకారం చుట్టారని వనపర్తి రోడ్డు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ అన్నారు. బుధవారం కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగారపు బిచిపల్లి యాదవ్, కొత్తకోట పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు స్వర్గీయ మాజీ ప్రధాని జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మదనాపురం మార్కెట్ యాడ్ చేర్మెన్ పల్లెపాగ ప్రశాంత్ మాట్లాడుతూ... భారత దేశానికి ఎనలేని సేవలు చేశారన్నారు. యువతకు 18 సంవత్సరాలకు ఓటు హక్కు కల్పించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిలు పాపయ్య గారికి కృష్ణారెడ్డి, ఎన్ జె. బోయజ్, వనపర్తి జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్ పి టి సి పి జె.బాబు, మాజీ సి డి సి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి,13వ వార్డు మాజీ కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి, 1వ వార్డ్ మాజీ కౌన్సిలర్ బాలయ్య గారి కొండారెడ్డి,కొత్తకోట మున్సిపల్ మాజీ కో ఏపీ కో ఆప్షన్ సభ్యులు జె ఎం మీషేక్,ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, జెసిబి రాములు, ముంత లక్ష్మయ్య, సంద వెంకటేష్, సలీం ఖాన్, ఎండి.లతీఫ్, మోహన్ రెడ్డి, జగన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వనపర్తి కృష్ణారెడ్డి, యాదయ్య సాగర్, పెంటన్న యాదవ్, భాస్కర్, రాంలాల్, నరేందర్ సాగర్, బాలరాజ్ యాదవ్, కొమ్ము క్రాంతి కుమార్, శంకర యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, తయ్యాబ్, ప్రసాద్, అంజన్న యాదవ్, ఇజాజ్, ఖలీల్, బాబు,ఇమ్రాన్, దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జిఎంఆర్ సోషల్ మీడియా నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు



రాజీవ్ గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

# భారత దేశంలో సంస్కరణలకు ఆద్యులు రాజీవ్ గాంధీ

### గాంధీ కుటుంబ పై బిజెపి చేస్తున్న కుటిల ప్రయత్నాలను తిప్పి కొట్టాలి: తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్

కూకట్‌పల్లి, ఆగస్టు 20 (నమస్తే ఉదయం) భారతదేశంలో గాంధీ కుటుంబం పై బిజెపి చేస్తున్న కుటిల రాజకీయ ప్రాప్తియాలను తిప్పి కొట్టాలని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ పిలుపునిచ్చారు. స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ కి తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంతో పోటీ పడేలా దేశాన్ని నూతన పథంలో నడిపించేలా రాజీవ్ గాంధీ చేసిన కృషితో నేడు మనం అగ్రదేశాల సరసన నిలబడ్డాం అని అన్నారు. దూర దృష్టి గల నాయకులు రాజీవ్ గాంధీ అని, రాజకీయాల్లో యువత భాగస్వామ్యం కావాలని ఓటేసేందుకు కనీస వయసును 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించడం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు. ప్రస్తుతం ఏఐ రంగంలో దేశం దూసుకుపోతుందంటే దానికి కారణం నాడు రాజీవ్ సాంకేతిక రంగానికి పెద్ద పీట వేయడమే అని, అన్ని రంగాల్లోనూ విజనరీతో భావితరాలకు రాజీవ్ గాంధీ స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. భారతదేశ కోసం గాంధీ కుటుంబం సర్వం త్యాగం చేసిందని, ప్రధాని పదవిని త్యాగం చేసిన సోనియాగాంధీ రాహుల్ గాంధీ ఒకవైపు ఉంటే పదవుల కోసం ఎంతకైనా దిగజారే మోదీ అమిత్ షా మరో వైపు ఉన్నారని అన్నారు. పదవుల కోసం ఓట్లు చోరీ చేసే స్థాయికి బీజేపీకి దిగజారి పోయిందని అన్నారు. ఓట్ల చోరీతో మూడోసారి గద్దెనెక్కిన మోడీకి రాహుల్ గాంధీకి పోలిక ఏంటని అడుగుతున్నా? ప్రధాని పదవిని తృణప్రాయంగా వదులుకున్న నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అని తెలిపారు. నెహ్రూ లేగసిని మరిపించే ప్రయత్నం బీజేపీ నేతలు చేస్తున్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజమైన కాంగ్రెస్ వాది కాదని..తమ వారని చేసుకునే ప్రయత్నం బీజేపీ చేస్తోందని, బీజేపీ కుట్రలను తిప్పి కొట్టల్సిన అవసరం యువతపై ఉందని, చరిత్ర తెలుసుకోవాలని యువతరానికి గొల్ల జాన్ విజ్ఞప్తి చేశారు.




# దిల్ కుష్ నగర్ కీ ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలనీ సంతకాల సేకరణ

### సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్

కూకట్‌పల్లి, ఆగస్టు 20 (నమస్తే ఉదయం)కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ డివిజన్ లోని దిల్ కుష్ నగర్ కీ ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని దిల్ కుష్ నగర్ ఎస్ వి మోడల్ స్కూల్ దగ్గర సీపీఎం పార్టీ సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీపీఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ 1999 నుండి జీడిమెట్ల బస్ డిపో నుండి చింతల్, పాపిరెడ్డి నగర్, బాల్ రెడ్డి నగర్, పద్మ నగర్ గుండా దిల్ కుష్ నగర్ కీ ఆర్టీసి బస్ వచ్చేది. గత రెండు సం. ల క్రితం రోడ్ ల మరమ్మతుల పనుల కారణం గా బస్ నిలిపేశారు. సిసి రోడ్ ల పనులు పూర్తి అయి 1సం. అయినా కానీ ఇప్పటి వరకు బస్ లు రావడం లేదు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని జీడిమెట్ల డిపో మేనేజర్ కు, రాష్ట్ర ప్రభుత్వానికి సంతకాల సేకరణ రూపంలో నిరసన వ్యక్తం చేశారు. ఆర్టిసి బస్సు దిల్ కుష్ నగర్ కు వచ్చేవరకు ఎర్రజెండా సిపిఐ ఎం ప్రజల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ సభ్యురాలు ఏ.విజయ, స్థానిక ప్రజలు సువర్ణ, భాగ్య, మాధవి లత, మాబ్జాన్, రమాదేవి, షమీం,అగ్జరీ, మున్వర్,పాషా, పాయాజ్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733